సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జనవరి 23 2026


suryachitramagazine@gmail.com










# సినిమాపై సర్కార్ పెత్తనం

# సినిమాపై సర్కార్ పెత్తనం




**వ్యాపారం ఏదైనా సరే, అందులో పెట్టుబడి పెట్టిన వ్యక్తికే ఆ వస్తువు లేదా సేవ ధరను నిర్ణయించుకునే హక్కు ఉండటం సహజ సూత్రం. కానీ తెలుగు రాష్ట్రాల్లో సినిమా పరిశ్రమకు మాత్రం ఈ స్వేచ్ఛ కరువైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి సినిమా తీసే నిర్మాతకు, తన సినిమా టికెట్ ధరను తాను నిర్ణయించుకునే అధికారం లేకపోవడం సినీ వర్గాలకు పెద్ద సమస్యగా మారింది. వినోదం అనేది అత్యవసర సేవ కాదు, అది ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. అలాంటి వినోద రంగంపై ప్రభుత్వాలు ధరల నియంత్రణ పేరిట పెత్తనం చేయడం నిర్మాతలను ఆర్థికంగా దెబ్బతీయడమే.**



**ప్రభుత్వాల ద్వంద్వ నీతి అఖండ, రాజాసాబ్, శివశంకర్ వరప్రసాద్**

ప్రభుత్వాల ద్వంద్వ నీతిని ఇక్కడ గమనించాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ కిందకు వచ్చే ఆర్టీసీ బస్సుల్లో పండుగలు, రద్దీ సమయాల్లో డైనమిక్ ప్రైసింగ్ పేరుతో 50 శాతం అదనపు చార్జీలు వసూలు చేస్తున్నది ప్రభుత్వమే. రవాణా అనేది సామాన్యుడి కనీస అవసరం, అలాంటి రంగంలోనే ధరలు పెంచే ప్రభుత్వం, కేవలం వినోదం కోసం మాత్రమే ఉండే సినిమా టికెట్లపై ఆంక్షలు విధించడం దారుణం. హోటల్స్‌లో భోజనం ధర, వస్త్ర దుకాణాల్లో బట్టల ధరను నిర్ణయించే అధికారం ఆ వ్యాపారస్తులకు ఉన్నప్పుడు, సినిమా నిర్మాతలకు ఆ హక్కు ఎందుకు ఉండకూడదనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

**అన్ని సినిమాలకూ ఒకే రేటు ఉండటం అన్యాయమే !**

స్టార్ హోటల్లో భోజనం రేటు వెయ్యి ఉంటుంది.. మామూలు హోటల్లో 150కి లభిస్తుంది. ఎందుకంటే స్టార్ హోటల్ బడ్జెట్ వేరు. సినిమాలకీ అదే ఎందుకు వర్తించదు.

నిర్మాతలకు తమ బిజినెస్ గురించి పూర్తి అవగాహన ఉంటుంది. టికెట్ రేటు విపరీతంగా పెంచితే ప్రేక్షకులు రారనే భయం వారిలోనూ ఉంటుంది. మార్కెట్ డిమాండ్‌ను బట్టి ధరలు పెంచుకోవడం లేదా తగ్గించుకోవడం అనేది వ్యాపార వ్యూహం. ఇప్పటికే చాలా మంది నిర్మాతలు చిన్న సినిమాలకు తక్కువ ధరలు నిర్ణయించి ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అంటే, ప్రేక్షకులకు ఏ ధర అందుబాటులో ఉంటుందో నిర్మాతలకు తెలుసు.

**ప్రభుత్వం నిర్మాతలకే స్వేచ్ఛ ఇవ్వాలి!**

ప్రభుత్వం కేవలం పన్నులు వసూలు చేయడానికే పరిమితం కాకుండా, సినిమాను ఒక పరిశ్రమగా గుర్తించి నిర్మాతలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి. ఒక భారీ బడ్జెట్ సినిమా తీసినప్పుడు, మొదటి వారం రోజులు డిమాండ్ ఎక్కువగా ఉన్న సమయంలో రేట్లు పెంచుకునే వెసులుబాటు ఉంటేనే నిర్మాతలు భారీ నష్టాల నుంచి గట్టెక్కుతారు. థియేటర్ల నిర్వహణ ఖర్చులు, విద్యుత్ చార్జీలు పెరిగిన ప్రస్తుత తరుణంలో, పాత కాలపు టికెట్ ధరలతో థియేటర్లను నడపడం సాధ్యం కాదు. ఇలాంటి ఆంక్షల వల్ల పైరసీ పెరగడమే కాకుండా, థియేటర్ వ్యవస్థే కుప్పకూలే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఓటీటీల పోటీని తట్టుకుంటున్న చిత్ర పరిశ్రమను ప్రభుత్వ ఆంక్షలు మరింత కుంగదీస్తున్నాయి.

టికెట్ ధరల విషయంలో తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్1955 ప్రకారమే నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు మరోసారి గుర్తుచేసింది. అంతేకాదు, ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరలు పెంచాలంటే సినిమా విడుదలకు కనీసం 90 రోజుల ముందే ఆ నిర్ణయాన్ని ప్రకటించాలని కీలక ఆదేశాలు జారీ చేసింది. ఒక రోజు ముందు, లేదా అర్ధరాత్రి వేళల్లో 'స్పెషల్ మెమోలు' జారీ చేసి ధరలు పెంచడం ఇకపై కుదరదని తేల్చిచెప్పింది. సినిమా బడ్జెట్ ఎంత భారీగా ఉన్నా, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా నిబంధనలకు లోబడి ధరలు నిర్ణయించాలన్నది కోర్టు ఉద్దేశమని న్యాయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

**సినిమా నిర్మాతల్ని పిండేసుకోవద్దు !**

ప్రభుత్వాలు సినిమా రంగంపై కేవలం నియంత్రణ సంస్థలుగా కాకుండా, ఒక మద్దతుదారుగా నిలవాల్సిన అవసరం ఉంది. సినిమా అనేది లక్షలాది మందికి ఉపాధినిచ్చే రంగం. నిర్మాత నష్టపోతే ఆ ప్రభావం మొత్తం పరిశ్రమపై పడుతుంది. కాబట్టి, టికెట్ ధరల నిర్ణయాధికారాన్ని నిర్మాతకే వదిలేయాలి. అప్పుడే ఆరోగ్యకరమైన పోటీ ఉంటుంది, సినిమా రంగం కూడా ఆర్థికంగా నిలదొక్కుకుంటుంది.

**కోర్టునే ధిక్కరిస్తారా?... 'మన శంకర వరప్రసాద్ గారు' టిక్కెట్ రేట్ల పెంపుపై ఆగ్రహం**

థియేటర్లలో మంచి స్పందనతో ప్రదర్శితమవుతున్న మన శంకర వరప్రసాద్ గారు టికెట్ ధరల పెంపుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ధరలు పెంచేందుకు హోంశాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, గత ఆదేశాలను ఉల్లంఘించారని పేర్కొంటూ హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరలు పెంచాలంటే విడుదలకు 90 రోజుల ముందే నిర్ణయం ప్రకటించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు ప్రేక్షకులకు ఊరటనిస్తే, సినీ పరిశ్రమలో చర్చకు దారితీశాయి.

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన ' మన శంకర వరప్రసాద్ గారు ' మూవీ సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చి వారం రోజుల్లోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ ఎలివేషన్లు, కొన్ని కీలక సన్నివేశాలు అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

3వ పేజీలో...





2వపేజీ తరువాయి...

ఈ చిత్రానికి టిక్కెట్ల ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేయగా తాజాగా దానిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సినిమా టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోంశాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

గతంలో తాము ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను బేఖాతరు చేస్తూ 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ ధరలు పెంచేలా ఉత్తర్వులు ఇవ్వడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేయడం గమనార్హం. .1518 2026గా నమోదైన ఈ పిటిషన్‌పై పిటిషనర్ తరపున అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ, టికెట్ ధరల పెంపు విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టిందని ఆయన ఆరోపించారు. సినిమా విడుదలకు చాలా తక్కువ సమయం ఉండగా జీవో జారీ చేయడం వల్ల సామాన్య ప్రజలు న్యాయ పోరాటం చేసే అవకాశమే లేకుండా పోతుందన్నారు. ఈ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు, అధికారుల తీరును తీవ్రంగా తప్పుబట్టింది. "కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు" అంటూ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. టికెట్ ధరల విషయంలో తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్1955 ప్రకారమే నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు మరోసారి గుర్తుచేసింది. అంతేకాదు, ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరలు పెంచాలంటే సినిమా విడుదలకు కనీసం 90 రోజుల ముందే ఆ నిర్ణయాన్ని ప్రకటించాలని కీలక ఆదేశాలు జారీ చేసింది. ఒక రోజు ముందు, లేదా అర్ధరాత్రి వేళల్లో 'స్పెషల్ మెమోలు' జారీ చేసి ధరలు పెంచడం ఇకపై కుదరదని తేల్చిచెప్పింది. సినిమా బడ్జెట్ ఎంత భారీగా ఉన్నా, సామాన్య ప్రేక్ష కుడిపై భారం పడకుండా నిబంధనలకు లోబడి ధరలు నిర్ణయించాలన్నది కోర్టు ఉద్దేశమని న్యాయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

### ప్రభుత్వం నిర్మాతలకే స్వేచ్ఛ ఇవ్వాలి!

ప్రభుత్వం కేవలం పన్నులు వసూలు చేయడానికే పరిమితం కాకుండా, సినిమాను ఒక పరిశ్రమగా గుర్తించి నిర్మాతలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి. ఒక భారీ బడ్జెట్ సినిమా తీసినప్పుడు, మొదటి వారం రోజులు డిమాండ్ ఎక్కువగా ఉన్న సమయంలో రేట్లు పెంచుకునే వెసులుబాటు ఉంటేనే నిర్మాతలు భారీ నష్టాల నుంచి గట్టెక్కుతారు.







### సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన మన శంకరవరప్రసాద్ గారు బాక్సాఫీస్ దగ్గర తన జోరు కొనసాగిస్తోంది. జెట్ స్పీడ్ లో బ్రేక్ ఈవెన్ ను పూర్తి చేసిన మెగాస్టార్ మొదటిసారి బాక్సాఫీస్ వద్ద 300 కోట్ల మార్క్ ని దాటేశాడు. అనిల్ రావిపూడికి కూడా ఇది కెరీర్ బెస్ట్ హిట్ గా నిలుస్తోంది. మరొక హైలెట్ ఏమిటంటే.. రీజినల్ లాంగ్వేజ్ లో అత్యధిక షేర్ అందుకున్న సినిమాల్లో ఒకటిగా నిలవనుంది. పండగ సెలవుల్లో ఇప్పటికే మెజారిటీ ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాను చూసేశారు. అయితే ఈ రన్‌ను మరింత లాంగ్ టర్మ్ కొనసాగించేలా మేకర్స్ ఒక ప్రాక్టికల్ నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని థియేటర్లలో ఈ సినిమాకు రెగ్యులర్ టికెట్ ధరలనే వర్తింపజేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ నిర్ణయం ముఖ్యంగా మిడిల్ క్లాస్, ఆర్థికంగా ఇంకాస్త తక్కువ స్థాయిలో ఉండే సామాన్య ప్రేక్షకులకు బాగా ప్లస్ అవుతుంది. పండగ రద్దీ, అదనపు ధరల వల్ల ఇప్పటివరకు వెయిట్ చేసిన వారు, ఇప్పుడు నార్మల్ రేట్లకే మెగాస్టార్ వింటేజ్ కామెడీని ఎంజాయ్ చేసే ఛాన్స్ దక్కింది. థియేటర్లకు వచ్చే సామాన్య జనం పెరిగితే సినిమా లాంగ్ రన్ కు తిరుగుండదు. ఈ రోజు జనవరి 22, గురువారం కావడంతో వీకెండ్ అడ్వాంటేజ్ తో ఈ కొత్త ధరలు హెల్ప్ అయ్యే ఛాన్స్ ఉంది. రేపు శుక్రవారం నుంచి మొదలయ్యే వీకెండ్ అడ్వాంటేజ్ ఈ సినిమాకు గట్టిగా కలిసొచ్చే అవకాశం ఉంది. తక్కువ ధరలో సినిమా అందుబాటులో ఉండటం వల్ల ఫ్యామిలీస్ మళ్ళీ థియేటర్ల వైపు చూసే అవకాశం కనిపిస్తోంది. ఈ వీకెండ్ ముగిసిన వెంటనే జనవరి 26న రిపబ్లిక్ డే హాలిడే రాబోతోంది. ఇది సినిమాకు ఒక పెద్ద బోనస్ అని చెప్పాలి. వరుసగా సెలవులు రావడం, దానికి తోడు టికెట్ రేట్లు తగ్గడం వంటి అంశాలు మన శంకరవరప్రసాద్ గారు కలెక్షన్లను మూడో వారంలో కూడా స్టడీగా ఉంచేలా ఉన్నాయి. బాక్సాఫీస్ రన్ ను పెంచడానికి ఇది పక్కా టైమింగ్‌తో కూడిన ప్లాన్. పండగ తర్వాత కూడా ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించేలా వరప్రసాద్ టీమ్ మంచి గ్రౌండ్ వర్క్ చేస్తోంది. రిపబ్లిక్ డే వరకు ఈ క్రేజ్ ఇలాగే కొనసాగితే, చిరంజీవి ఖాతాలో మరో సాలిడ్ వసూళ్ల రికార్డు చేరినట్లే.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026






చైల్డ్ ఆర్టిస్టులు ఇప్పుడు హీరోహీరోయిన్లుగా అలరిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో బాలనటీనటులుగా గుర్తింపు తెచ్చుకున్నవారిలో కొందరు చదువులపై దృష్టి పెట్టారు. మరికొందరు ఇండస్ట్రీలో సక్సెస్ అవుతున్నారు. తాజాగా అనికా సురేంద్రన్ షేర్ చేసిన ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చీరకట్టులో అందమైన ఫోటోషూట్స్ షేర్ చేసింది. బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అనికా సురేంద్రన్, ప్రస్తుతం దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రధాన కథానాయికగా తనదైన ముద్ర వేసింది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా అలరిస్తుంది. అలాగే తెలుగు, తమిళంలో సరైన అవకాశం కోసం ఎదురుచూస్తుంది ఈ అమ్మడు. తమిళంలో అత్యధిక చిత్రాల్లో నటించింది. విశ్వాసం, ఎన్నై అరిందాల్ వంటి చిత్రాలతో ఎక్కువగా పాపులర్ అయ్యింది. ఈ రెండు సినిమాల్లో ఆమె అజిత్ కూతురిగా కనిపించింది. చిన్నవయసులోనే బాలనటిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. బుట్టబొమ్మ మూవీతో కథానాయికగా పరిచయమైంది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో హిట్టు కాకపోయినా నటిగా ప్రశంసలు అందుకుంది అనికా. ఆ తర్వాత ఓ మై డార్లింగ్ చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ధనుష్ తెరకెక్కించిన నిలవుక్కు ఎన్ మేల్ ఎనాడి కోపం (తెలుగులో జాబిలమ్మ నీకు అంత కోపమా) సినిమాతో కథానాయికగా హిట్టు అందుకుంది. ఆ తర్వాత ఇందిరా చిత్రంలో కనిపించింది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే అనికా.. ఇప్పుడు చీరకట్టులో అందమైన ఫోటోస్ షేర్ చేసింది. సింపుల్ శారీ, జుంకాలతో కట్టిపడేస్తుంది అనికా. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం






ప్రతి శుక్రవారం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో చాలా కొత్త సినిమాలు, సిరీస్‌లు విడుదలవుతాయి. ఈ శుక్రవారం కూడా ప్రేమికులకు చాలా ప్రత్యేకంగా ఉంటుందని చెప్పాలి. ప్రతి శుక్రవారం లాగానే ఈసారి కూడా జనవరి 23న రొమాంటిక్ నుండి క్రైమ్ థ్రిల్లర్ వరకూ, సస్పెన్స్‌తో నిండిన సినిమాలు, సిరీస్‌లు స్ట్రీమింగ్ అయ్యేందుకు రెడీగా ఉన్నాయి. ఈ వారం విడుదలవుతున్న కొత్త సినిమాలు, సిరీస్‌ల పూర్తి లిస్టును తెలుసుకోండి.

## ఈ వారం విడుదలవుతున్న
## కొత్త సినిమాలు, సిరీస్‌ల పూర్తి లిస్టు

### తేరే ఇష్క్ మే

తేరే ఇష్క్ మే... ధనుష్ (శంకర్), కృతి సనన్ (ముక్తి) ప్రధాన పాత్రలు పోషించిన రొమాంటిక్ యాక్షన్ డ్రామా ఇది. ఈ సినిమా కథ శంకర్ అనే విద్యార్థి నాయకుడి చుట్టూ తిరుగుతుంది. ముక్తి తన థీసిస్ కోసం అతడిని ఎంచుకుంటుంది. ముక్తిని శంకర్ ప్రేమిస్తాడు. కానీ ముక్తి అతన్ని విడిచి పెడుతుంది. తర్వాత అతను వైమానిక దళంలో పైలట్ అవుతాడు. ఏడు సంవత్సరాల తరువాత వారు మళ్ళీ కలుసుకుంటారు. ఆ తర్వాత ఏమైంది? అనేది సినిమాలో చూడాలి. ఈ సూపర్ హిట్ చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్ లో ఈ శుక్రవారం, జనవరి 23 నుండి చూడవచ్చు.



### కాళిపోట్కా

నలుగురు మహిళలు శ్రీమా, రాణి, రింకూ, మినోటి (స్వాస్తిక ముఖర్జీ, శ్రుతి దాస్, మినోటి, హిమికా బోస్) చుట్టూ తిరుగే కథ కాళిపోట్కా. మినోటి భర్తకు ఒక విచిత్రమైన ప్రమాదం జరిగిన తరువాత వారి జీవితాల్లో గందరగోళం ఏర్పడుతుంది. ఈ సంఘటనను దాచడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మోసం, హత్య, ప్రతీకారపు ఉచ్చులో చిక్కుకుంటారు. దీనిని ప్లాట్‌ఫారమ్ జీ5 లో ఈ శుక్రవారం, జనవరి 23 నుండి చూడవచ్చు.



### గుస్తాఖ్ ఇష్క్

హిందీ రొమాంటిక్ డ్రామా గుస్తాఖ్ ఇష్క్ (2025)లో నవాజుద్దీన్ (విజయ్ వర్మ) 1990లలో భారతదేశంలో తన దివంగత తండ్రి నడుపుతున్న ప్రింటింగ్ ప్రెస్‌ను కాపాడటానికి కవి అజీజ్ బేగ్ (నసీరుద్దీన్ షా) రచనలను ప్రచురించడానికి ప్రయత్నిస్తాడు. ఆ సమయంలో నవాజుద్దీన్ అజీజ్ కుమార్తె, విడాకులు తీసుకున్న మిన్నీ (ఫాతిమా సనా షేక్)ను ప్రేమిస్తాడు. ప్రేమ, విధేయత, తన ఆశయాల మధ్య ఓ మార్గం ఎంచుకోవలసి వచ్చినప్పుడు అతను ఏం చేశాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. ఈ చిత్రాన్ని జియో హాట్‌స్టార్‌లో జనవరి 23 (శుక్రవారం) నుండి చూడవచ్చు.



### మార్క్

మార్క్... 2025లో విడుదలైన కన్నడ భాషా యాక్షన్ - థ్రిల్లర్. ఇందులో కిచ్చా సుదీప్ ప్రధాన పాత్రలో నటించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించిన చిత్రమిది. ఇదొక అవినీతి, ప్రమాదకరమైన నేరస్థుల ముఠాతో పోరాడటానికి తిరిగి వచ్చే సస్పెండ్ పోలీసు అధికారి కథ. దీనిని ఈ శుక్రవారం నుండి జియో హాట్ స్టార్‌లో చూడవచ్చు.

### స్పేస్ జెన్: చంద్రయాన్

ఇస్రో ప్రయాణం ఆధారంగా రూపొందించబడిన సిరీస్ స్పేస్ జెన్: చంద్రయాన్. ఇందులో చంద్రయాన్-2 వైఫల్యం నుండి చంద్రయాన్-3, చంద్ర మిషన్ విజయం వరకు చూపించారు. ఇందులో నకుల్ మెహతా, శ్రియా శరణ్, ప్రకాష్ బెలవాడి, దానిష్ సైత్ నటించారు. ఈ సిరీస్‌ను ప్లాట్‌ఫారమ్ జియో హాట్‌స్టార్‌లో ఈ జనవరి 23 (శుక్రవారం) నుండి చూడవచ్చు.

### మెల్ బ్రూక్స్: ది 99 ఇయర్ ఓల్డ్ మ్యాన్!

మెల్ బ్రూక్స్: ది 99 ఇయర్ ఓల్డ్ మ్యాన్! 2026లో విడుదలైన డాక్యుమెంటరీ ఇది. దీనికి జుడ్ అపాటో, మైఖేల్ బాన్‌ఫిగ్లియో దర్శకత్వం వహించారు. ఈ డాక్యుమెంటరీ ప్రముఖ హాస్యనటుడి జీవితం, వృత్తి, ప్రేమ వ్యవహారాలు, ప్రసిద్ధి చెందిన కథను తెలియజేస్తుంది. ఇందులో ఇంటర్వ్యూలు, వ్యక్తిగత కథలు, ది ప్రొడ్యూసర్స్, బ్లేజింగ్ సాడిల్స్, యంగ్ ఫ్రాంకెన్‌స్టైన్ వంటి ఐకానిక్ రచనల ముఖ్యాంశాలు ఉన్నాయి. దీనిని ఈ శుక్రవారం నుండి ప్లాట్‌ఫారమ్ జియో హాట్ స్టార్‌లో చూడవచ్చు.

### జీ 5 ఓటీటీలోకి 45

శివరాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్ బి. శెట్టి, కౌస్తుభ మణి నటించిన సినిమా 45. ఒక గ్యాంగ్‌స్టర్ కు కుక్కను చంపిన తరువాత ఆత్మపరిశీలన చేసుకోవడానికి 45 రోజులు లభిస్తాయి. అతని జీవిత కథ ఎటు వైపు వెళ్ళింది? అనేది సినిమా. ఇందులో గరుడ పురాణం, తాత్విక అంశాలు వంటివి చూపించారు. ఈ శుక్రవారం నుంచి ప్లాట్‌ఫారమ్ జీ 5లో ఈ సినిమాను చూడవచ్చు.





### ఆఫ్టర్‌బర్న్

2025లో విడుదలైన ఒక అమెరికన్ పోస్ట్ అపోకలిప్టిక్ యాక్షన్ సినిమా ఆఫ్టర్‌బర్న్. దీనికి జె.జె. పెర్రీ దర్శకత్వం వహించారు. డేవ్ బాటిస్టా, శామ్యూల్ ఎల్. జాక్సన్ నటించారు. రెడ్ 5 కామిక్స్ గ్రాఫిక్ నవల ఆధారంగా రూపొందించారు. సౌర జ్వాల కారణంగా సాంకేతికత నాశనమైన పదేళ్ల తరువాత మాజీ సైనికుడు జాక్ (డేవ్ బాటిస్టా) ఎలైట్ వర్గానికి పాత ప్రపంచం నిధులను కనుగొంటాడు. అతను మోనా లిసాను తిరిగి పొందడానికి ఫ్రీడమ్ ఫైటర్ డ్రియా (ఓల్గా కురిలెన్కో) తో కలిసి పనిచేస్తాడు. కానీ పెయింటింగ్ వాస్తవానికి ఒక అణు బాంబు అని తెలుసుకుంటాడు. దీనిని ఈ శుక్రవారం నుండి లయన్స్‌గేట్ ప్లేలో చూడవచ్చు.



### సిరై

త మి ళ క్రైమ్ కోర్టురూమ్ డ్రామా సిరై (ప్రిజన్) కూడా ఈ వారం స్ట్రీమింగ్ కానుంది. ఇందులో విక్రమ్ ప్రభు హెడ్ కానిస్టేబుల్ కథిరవన్ పాత్ర పోషించారు. కథిరవన్ అమాయకుడిగా కనిపించే ముస్లిం ఖైదీ అబ్దుల్ రౌఫ్ (ఎల్కె అక్షయ్ కుమార్)ను తీసుకువెళతాడు. దీని వల్ల ఫ్లాష్ బ్యాక్‌ల ద్వారా అన్యాయం వెల్లడవుతుంది. ఈ చిత్రాన్ని ప్లాట్‌ఫారమ్ జీ5 లో జనవరి 23, శుక్రవారం నుండి చూడవచ్చు.



### చీకటిలో

తెలుగు క్రైమ్ సస్పెన్స్ డ్రామా చీకటిలో. హైదరాబాద్‌లో చిత్రీకరించబడిన ఈ కథలో సంధ్య (శోభితా ధూళిపాళ) క్రిమినాలజీ గ్రాడ్యుయేట్. ఆమె క్రైమ్ స్టోరీస్ పాడ్ కాస్టర్. ఆమె ఇంటర్న్ అనుమానాస్పద పరిస్థితులలో మరణించినప్పుడు... ఆ దర్యాప్తులో అనేక దారుణమైన నేరాలను వెల్లడిస్తుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా చీకటిలో ఉన్న ఒక సీరియల్ కిల్లర్‌తో సంబంధం బయట పడుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ శుక్రవారం (జనవరి 23) నుండి ఈ సినిమాను చూడవచ్చు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026





భారతీయ వెబ్ సిరీస్ చరిత్రలో చాలా కొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఫ్యామిలీమ్యాన్, స్పెషల్ ఓపీఎస్ మొదలు చాలా క్రియేటివ్ వెబ్ సిరీస్ లకు గొప్ప ఆదరణ దక్కింది. ఇప్పుడు ఒక అసాధారణ వెబ్ సిరీస్ గురించి చాలా చర్చ సాగుతోంది. ఇమ్రాన్ హష్మీ నటించిన 'తస్కరీ: ది స్మగ్లర్స్ వెబ్' అనే వెబ్ సిరీస్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సిరీస్ చారిత్రాత్మక రికార్డు గురించి సర్వత్రా చర్చ సాగుతోంది. నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్ 10 (నాన్-ఇంగ్లీష్) లిస్ట్‌లో నెంబర్ 1 స్థానాన్ని దక్కించుకున్న మొదటి భారతీయ వెబ్ సిరీస్‌గా 'తస్కరీ' చరిత్ర సృష్టించింది. టాప్ 10లో వేరొక భారతీయ వెబ్ సిరీస్ ఏదీ కూడా లేదు. గతంలో సేక్రెడ్ గేమ్స్, హీరామండివంటి పెద్ద సిరీస్‌లు కూడా సాధించలేని ఘనతను ఇది సాధించింది. జుజుట్సు కైసెన్‌ను కూడా అధిగమించింది. ప్రముఖ జపనీస్ యానిమే సిరీస్ 'జుజుట్సు కైసెన్' వంటి అంతర్జాతీయ హిట్‌లను కూడా వ్యూస్‌లో వెనక్కి నెట్టి ఈ సిరీస్ అగ్రస్థానంలో నిలిచింది. జనవరి 12-18 వారానికి గాను ఈ సిరీస్ సుమారు 5.4 మిలియన్ల వ్యూస్ సాధించింది. ఇది కొరియన్ హిట్ డ్రామా 'కెన్ దిస్ లవ్ బి ట్రాన్స్‌లేటెడ్' కంటే కూడా ఎక్కువ ఆదరణగా పరిగణించారు. ఈ సినిమా కథాంశంలో ఎత్తుగడ, నేపథ్యం చాలా ఆసక్తికరం. నీరజ్ పాండే సృష్టించిన ఈ సిరీస్ విమానాశ్రయాల్లో జరిగే బంగారం స్మగ్లింగ్, కస్టమ్స్ అధికారుల సాహసాల నేపథ్యంలో సాగుతుంది. ఇందులో ఎమ్రాన్ హష్మీ కస్టమ్స్ అధికారిగా అద్భుతమైన నటన కనబరిచారు. ఈ సిరీస్ సాధించిన విజయంపై ఎమ్రాన్ హష్మీ స్పందిస్తూ, ఇది భారతీయ కథలకు ప్రపంచ స్థాయిలో దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. ఇటీవలే ఓజీలో పవన్ కల్యాణ్ తో పోటీపడుతూ నటించి మెప్పించిన ఇమ్రాన్ హష్మి తన కెరీర్ లో ఎన్నో విలక్షణ పాత్రలతో అద్భుత నటుడిగా నిరూపించాడు. అందుకే ఇప్పుడు దక్షిణాదినా అతడికి వరుసగా అవకాశాలొస్తున్నాయి. ఇక్కడ విలన్ గా అతడికి మరింత మంచి స్కోప్ కనిపిస్తోంది. ఇమ్రాన్ హష్మి నెక్స్ట్ సినిమాలు? అడివి శేష్ హీరోగా రూపొందుతున్న స్పై థ్రిల్లర్ 'గూఢచారి 2'లో ఇమ్రాన్ హష్మీ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ ఏడాది మే 1న పాన్ ఇండియాలో విడుదల కానుంది. ఈ సినిమాతో ఇమ్రాన్ తన యాక్షన్ ఇమేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లనున్నారు. తన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్లలో ఒకటైన ఆవారాపన్ కు సీక్వెల్ ఆవారాపాన్ 2లోను ఇమ్రాన్ హష్మి నటిస్తున్నారు. చాలా కాలం తర్వాత ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ఏప్రిల్ 3న ఇది విడుదల కానుంది. ఇందులో దిశా పటానీ కథానాయిక. నితిన్ కక్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ యాక్షన్ 'గన్ మాస్టర్ 9'లోను హష్మి నటిస్తున్నాడు. ఇందులో ఇమ్రాన్ హష్మీతో పాటు హిమేష్ రేషమ్మియా కూడా నటిస్తున్నారు. 2026 చివరలో విడుదలకు రానుంది. హరామీ అనే క్రైమ్ డ్రామాలోను నటిస్తున్నాడు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్‌లో ప్రదర్శించిన ఈ చిత్రం త్వరలోనే డిజిటల్ లేదా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది.

## ఓజీ విలన్‌గా ఇమ్రాన్ హష్మీ




# కోల్పోయిన స్థానం కోసం పాకులాట

ఒకప్పుడు ఇండస్ట్రీ నెంబర్ వన్ అంటే బాలీవుడ్ పేరు మాత్రమే వినిపించేది. అక్కడ సినిమాల సక్సెస్ రేట్.. బడ్జెట్..హీరోల పారితోషికాల తో హిందీ పరిశ్రమ టాప్ లో కనిపించేది. దక్షిణాది పరిశ్రమలు ఏమాత్రం పోటీలో కూడా ఉండేవి కాదు. దేశమంతా హిందీ పరిశ్రమ పేరే వినిపించేది. కానీ ఇప్పుడా సన్నివేశం అందుకు భిన్నంగా ఉంది. కొంత కాలంగా సౌత్ సినిమాలదే హవా. ప్రత్యేకించి తెలుగు ఇండస్ట్రీ అంటే బాలీవుడ్ గుండెల్లో రైళ్లు పరిగెట్టించే పరిశ్రమగా మారిపోయింది. పాన్ ఇండియాలో తెలుగు సినిమా సక్సెస్ రేట్ తోనే ఇది సాధ్యమైందన్నది అందరికీ తెలిసిన వాస్తవం. టాలీవుడ్ తర్వాత కన్నడ పరిశ్రమ బాలీవుడ్ లో సత్తా చాటుతోంది. మిగతా పరిశ్రమలు చాపకింద నీరులా బాలీవుడ్ లో విస్తరించే ప్రయత్నం చేస్తున్నాయి. దీంతో బాలీవుడ్ నెంబర్ వన్ స్థానాన్ని కోల్పోయి నెంబర్ 2గా మారింది. ఆ స్థానం కోసం కన్నడ ఇండస్ట్రీ పోటీ పడుతోంది. అయితే 2025 ఏడాది మాత్రం బాలీవుడ్ కి చాలా ఊరటనిచ్చింది. డిసెంబర్ లో రిలీజ్ అయిన 'ధురంధర్' సింగిల్ లాంగ్వేజ్లో నే 1300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. బాలీవుడ్ లో బన్నీ పేరిట ఉన్న 800 కోట్ల వసూళ్లు రికార్డును రణవీర్ సింగ్ 'ధురంధర్' తో బద్దలుకొట్టాడు. దీంతో బాలీవుడ్ సంతోషంలో మునిగిపోయింది. మళ్లీ మన హీరో వచ్చాడంటూ సంబరాలు చేసుకుంటోంది. 'పుష్ప 2' తో బన్నీ బాలీవుడ్ హీరోల రికార్డులన్నింటిని పక్కకు నెట్టడంతో? బాలీవుడ్ ఆ రికార్డు చేధించాలని అప్పటి నుంచి కసతో రగిలిపోయింది. రకరకాల ప్రయత్నాలు చేసారు గానీ పనవ్వలేదు. చివరిగా 'ధురంధర్' తో అది సాధ్యమైంది. తాజాగా కోల్పోయిన నెంబర్ వన్ స్థానాన్ని తిరిగి దక్కించుకోవడం కోసం సీరియస్ ప్రయత్నాలు చేస్తోంది. అదృష్టం కలిసొస్తే ఈ సమ్మరలోనే సాధించే అవకాశాలైతే ఉన్నాయి. మార్చిలో భారీ అంచనాల మధ్య 'ధురంధర్ 2' రిలీజ్ అవుతుంది. ఈ సినిమా బాక్సాఫీస్ టార్గెట్ 2000 కోట్లు. అలాగే షారుక్ ఖాన్ నటిస్తోన్న 'కింగ్' కూడా సమ్మర్ లో రిలీజ్ అవుతుంది. ఈ సినిమా టార్గెట్ కూడా 1500 కోట్ల వరకూ ఉంది. ఇప్పటికే షారుక్ ఖాన్ 1000 కోట్ల క్లబ్ లో చేరిన స్టార్ గా గుర్తింపు ఉంది. అలాగే 30 ఏళ్ల క్రితం నాటి 'బోర్డర్' కి సీక్వెల్ గా 'బోర్డర్ 2'ని తెరకెక్కించారు. జనవరి 23న ఈ చిత్రం భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. ఈ సినిమా బాక్సాఫీస్ టార్గెట్ 500 కోట్లుగా ఉంది. అలాగే షాహిద్ కపూర్ 'ఓ రోమియో' సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. షాహిద్ రొమాంటిక్ స్టోరీలకు బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ రేట్ ఉంది. ఈ నేపథ్యంలో ఓ రోమియో కూడా బాక్సాఫీస్ వద్ద మంచి నెంబర్లు సాధిస్తుందని అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ సినిమాలన్నీ గనుక టార్గెట్ రీచ్ అయితే నెంబర్ వన్ స్థానం తిరిగి కైవసం చేసుకునే అవకాశం ఉంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026





# బర్త్‌డే స్పెషల్

# అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి హీరోగా ఎదిగిన మాస్ మహారాజ



రవితేజ 1968 జనవరి 26 తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేటలో జన్మించారు. జననం తల్లిదండ్రులు రాజ్ గోపాల్ రాజు, రాజ్య లక్ష్మీ భూపతి రాజు. రవితేజ పూర్తి పేరు రవి శంకర్ రాజు భూపతి రాజు. ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా రవితేజ ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. స్వయంకృషితో పైకెదిగారు. నటుడిగా అవకాశం రాక ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశారు. తొలిసారి 'కర్తవ్యం' అనే సినిమాతో తెరపై కనిపించారు. ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో ప్రాధాన్యత లేని పాత్రలు చేశారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన 'నీ కోసం' సినిమాలో సోలో హీరోగా చేశారు. అక్కడితో తన కెరీర్ మరో మలుపు తిరిగింది.

**అగ్రహీరోలతో సినిమాలు**

మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'అన్నయ్య' సినిమాలో నటించారు రవితేజ. 'వాల్తేరు వీరయ్య'లో తిరిగి నటించి మరోసారి తిరుగులేదని నిరూపించారు. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. అటు నాగార్జునతోనూ కలిసి నటించారు. హీరోగా రవితేజకు మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా 'ఇడియట్'. దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమా రవితేజ కెరీర్ కు టర్నింగ్ పాయింట్ యింది. కృష్ణవంశీ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఖడ్గం' సైతం అద్భుత విజయాన్ని అందుకుంది. గోపిచంద్ మలినేనితో సినిమాలు చేసి హ్యాట్రిక్ హిట్స్ సాధించారు. 'బలుపు' 'డాన్ శీను', 'క్రాక్' మూవీతో వరుస హిట్లు అందుకున్నారు. రవితేజ కెరీర్‌లో 'కిక్' మూవీ మంచి బూస్టింగ్ ఇచ్చింది. 'విక్రమార్కుడు' సినిమాతో అదిరిపోయే బ్లాక్ బస్టర్ సాధించారు. 'ఓ పనైపోతుంది బాబు'"విక్రమార్కుడు', 'కిక్ 2', 'డిస్కోరాజా' సినిమాల్లో ఆయన ద్యుయెల్ రోల్ చేసి ఆకట్టుకున్నారు. 'డిస్కోరాజా' 'ఖిలాడి'తో ఫర్వాలేదు అనిపించారు. రీసెంట్‌గా 'ధమాకా' సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు రవితేజ. ఇటీవలె సంక్రాంతి సందర్భంగా విడుదలైన భర్తమహాశయులకు విజ్ఞప్తి చిత్రం కూడా విడుదలై హిట్ టాక్ సంపాదించుకుంది.

**పలు అవార్డులు ఆయన సొంతం**

రవితేజ తన నటనకు గాను పలు అవార్డులు అందుకున్నారు. 'నీ కోసం', 'ఖడ్గం' సినిమాల్లోని నటనకు నంది స్పెషల్ జ్యూరీ అవార్డును తీసుకున్నారు. 'నేనింతే' మూవీకి గాను ఉత్తమ నటుడిగా నంది అవార్డు పొందారు. ప్రస్తుతం రవితేజ 'రావణాసుర' సినిమాలో నటిస్తున్నాడు. యూనిక్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుధీర్ వర్మ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ సమ్మర్ లో ఏప్రిల్ 7న విడుదల కానుంది.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జనవరి 23 2026

చిత్ర

# ఇరుగు పొరుగు



సౌత్ లోని బెస్ట్ యాక్టర్లలో విజయ్ సేతుపతి కూడా ఒకరు. కోలీవుడ్ నటుడిగా జర్నీని మొదలుపెట్టిన విజయ్ సేతుపతి తర్వాత వేరే భాషల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చి అన్నీ భాషల్లోనూ ఆకట్టుకున్నారు. పిజ్జా మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన ఎన్నో గొప్ప సినిమాలతో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్న విజయ్ సేతుపతి తెలుగులో కూడా పలు సినిమాలు చేస్తూ తన నటనతో ఆడియన్స్ ను ఫిదా చేశారు. స్లమ్ డాగ్ ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ ఓ వైపు హీరోగా నటిస్తూనే మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేస్తున్న విజయ్ సేతుపతి కెరీర్ లో చాలా బిజీగా ఉన్నారు. వరుస సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉండే ఆయన తెలుగులో డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో స్లమ్ డాగ్ అనే సినిమాను చేస్తుండగా, త్వరలోనే ఆ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. రీసెంట్ గా ఈ మూవీ నుంచి సేతుపతి బర్త్ డే సందర్భంగా ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్‌కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. సేతుపతి బర్త్ డే సందర్భంగా రిలీజైన గాంధీ టాక్స్ టీజర్ అయితే అదే రోజున విజయ్ సేతుపతి పుట్టిన రోజుని పురస్కరించుకుని ఆయన నటించిన మరో మూవీని కూడా ఇంట్రడ్యూస్ చేస్తూ టీజర్ ను రిలీజ్ చేశారు. అదే గాంధీ టాక్స్. అయితే ఈ మూవీ సైలెంట్ సినిమా అవడం విశేషం. సైలెంట్ మూవీ ఎరాను మళ్లీ వెనక్కి తీసుకొస్తున్నామని చిత్ర యూనిట్ అందరినీ టీజర్ లో ఎగ్జైట్ చేసింది. ఈ సినిమాలో క్యాస్టింగ్ కూడా భారీగానే ఉంది. భారీ క్యాస్టింగ్ తో వస్తోన్న గాంధీ టాక్స్ గాంధీ టాక్స్ లో అరవింద్ స్వామి, అదితిరావు హైదరి లాంటి క్యాస్టింగ్ నటించడం సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. సినిమా టైటిల్‌కు తగ్గట్టే ఇది గాంధీ చుట్టూ తిరిగే కథ అని టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. గాంధీని మనం రెగ్యులర్‌గా చూసే కరెన్సీ తో ఏమేం పనులు జరుగుతాయనేది సినిమాలో చూపించబోతున్నట్టున్నారు. సినిమాలోని పాత్రలు మాట్లాడకుండా సైలెంట్ గా ఉన్నా, డబ్బు మాట్లాడుతుందనేది డైరెక్టర్ ఆంతర్యం అయ్యుండొచ్చు. టీజర్ మొత్తంలో ఎక్కువగా గాంధీ ఉన్న షాట్స్ తీసి, వాటినే టీజర్లో చూపించగా, సినిమాలో సేతుపతి చాలా ఇంట్రెస్టింగ్ రోల్ ను ప్లే చేసినట్టు తెలుస్తోంది. కిషోర్ పాండురంగ్ బెలేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను రాజేష్ కేజ్రీవాల్, మీరా చోప్రా నిర్మించగా, ఏ ఆర్ రెహమాన్ గాంధీ టాక్స్‌కు సంగీతం అందిస్తున్నారు. సైలెంట్ మూవీ కావడంతో ఈ సినిమాకు రెహమాన్ సంగీతమే ఎక్కువగా మాట్లాడు తుందనుకోవచ్చు.

ఏ ఇండస్ట్రీలో అయినా సీనియర్స్ అవుతున్నా కొద్దీ స్టార్స్ సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోతుంటారు. ఎక్కువ రిస్క్ లేని కథలని ఎంచుకుంటూ హిట్టు కొట్టామా.. ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేశామా.. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టామా? అన్నది మాత్రమే చూసుకుంటూ లైమ్‌లైట్‌లో ఉండటానికి ప్రయత్నిస్తుంటారు. సేఫ్ జోన్ వదిలి ప్రయోగాలు చేయడానికి పెద్దగా ఇష్టపడరు.. ఆ సాహసం చేయలంటేనే భయపడతారు. కానీ కొంత మంది మాత్రమే సీనియారిటీ పెరుగుతున్నా..వయసు పైబడుతున్నా.. తమ స్టార్ ఇమేజ్‌ని పక్కన పెట్టి ప్రయోగాలు చేయడానికి సిద్ధపడుతుంటారు. అలాంటి హీరోనే మమ్ముట్టి.. మలయాళ ఇండస్ట్రీలో ఆయనో మెగాస్టార్. ఆయన చేయని జోనర్ లేదు.. టచ్ చేయని క్యారెక్టర్ లేదు. ఓ నటుడిగా మమ్ముట్టి క్రైమ్ థ్రిల్లర్, యాక్షన్, హారర్ థ్రిల్లర్, కామెడీ, లవ్ స్టోరీస్.. ఇలా అన్ని రకాల జోనర్‌లని టచ్ చేస్తూ సినిమాలు చేశారు. స్టార్‌గా దశాబ్దాల పాటు మలయాళ ఇండస్ట్రీలో ఓ వెలుగు వెలుగుతున్న ఆయన గత కొంత కాలంగా ప్రయోగాలకు శ్రీకారం చుట్టి సమకాలీన స్టార్లకు దడ పుట్టిస్తున్నారు. తనదైన మార్కు ప్రయోగాలతో సంచలనం సృష్టిస్తున్నారు. రాక్షసుడు, మాడా తరహా పాత్రలతో పాటు సైకో క్యారెక్టర్ లు కూడా చేస్తూ సీనియర్ స్టార్లకు ఛాలెంజ్ విసురుతున్నారు. 'భ్రమయుగం' మూవీలో తాంత్రికుడిగా రాక్షసుడి పాత్రలో నటించి షాక్ ఇచ్చిన మమ్ముట్టి తన యాక్టింగ్ కెరీర్‌లోనే అత్యుత్తమమైన నటనని ప్రదర్శించి సమకాలీన స్టార్లని ఆశ్చర్యానికి గురి చేశారు. అంతకు ముందు జ్యోతికతో కలిసి చేసిన 'కాదల్ ది కోర్'లో మాడా తరహా క్యారెక్టర్‌లో నటించి అందరిని షాక్‌కు గురి చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీ కూడా ఓ సంచలనంగా నిలిచింది. టాలీవుడ్, కోలీవుడ్, సాండల్ వుడ్ ఇండస్ట్రీల్లోని సీనియర్ స్టార్లు ఇప్పటికీ హీరోలుగా కమర్షియల్ సినిమాలు చేస్తున్న నేపథ్యంలో మమ్ముట్టి మాత్రం వారందరికి భిన్నంగా ప్రయోగాలు చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. మలయాళ ఇండస్ట్రీలో మెగాస్టార్‌గా పేరు తెచ్చుకున్న మమ్ముట్టి ఈ సారి మరో అడుగు ముందుకేసి మరో ప్రయోగం చేశారు. సమకాలీన హీరోలు ఎవరూ కూడ చేయడానికి, సాహసం చేయడానికి కూడా ఆలోచన చేయని క్యారెక్టర్‌లో నటించి షాక్ ఇచ్చారు. మమ్ముట్టి నటించిన లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్ 'కలాంకావల్'. ఇందులో మమ్ముట్టి సీరియల్ సైకో కిల్లర్ క్యారెక్టర్‌లో నటించారు. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతోంది. ఎస్.ఐ. స్టాన్లీ దాస్ క్యారెక్టర్‌లో కనిపించి ఆకట్టుకున్న మమ్ముట్టి సైకో కిల్లర్‌గా తనదైన మార్కు నటనతో అందరిని అబ్బురపరుస్తున్నారు. మహిళలని హత్య చేస్తూ సాగే సైకో క్యారెక్టర్‌లో అద్భుతంగా నటించి మెప్పించారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026








మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన గ్లామర్, డ్యాన్సులతో అందరినీ షేక్ చేసిన సాంగ్ ఆజ్ కీ రాత్. 2024లో బాలీవుడ్ లో వచ్చిన స్త్రీ2 సినిమా బ్లాక్ బస్టర్ గా నిలవడానికి ఈ పాట కూడా ఒక కారణం. సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో మోత మోగించిన ఈ సాంగ్, ఇప్పుడు యూట్యూబ్ లో ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. తాజాగా ఆజ్ కీ రాత్ వీడియో సాంగ్ 100 కోట్ల వ్యూస్ ను క్రాస్ చేసింది. మొదటి వ్యూ నుంచి 1 బిలియన్ వ్యూస్ వరకు.. ఆజ్ కీ రాత్ సాంగ్ అరుదైన రికార్డును అందుకున్న కారణంగా తమన్నా సోషల్ మీడియాలో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఆనందాన్ని తెలియచేస్తూ తమన్నా ఓ వీడియోను పోస్ట్ చేయగా, ఆ వీడియోలో సాంగ్ షూటింగ్ నాటి బిహైండ్ సీన్స్ క్లిప్స్ ను షేర్ చేశారు. ఈ సాంగ్ ఫస్ట్ వ్యూ నుంచి 1 బిలియన్ వ్యూస్ వరకు ఎంతో ప్రేమను కురిపించినందుకు తమన్నా అందరికీ థ్యాంక్స్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. భారీ కలెక్షన్లను అందుకున్న స్త్రీ2 తమన్నా పోస్ట్ చేసిన వీడియోలో షాట్ పూర్తయ్యాక కొరియోగ్రాఫర్ విజయ్ గంగూలీ చాలా బాగా వచ్చింది. కానీ మరో టేక్ చేద్దామా అనగా, తమన్నా సరదాగా నో అని అరిచిన క్లిప్ ఇప్పుడు ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక సినిమా విషయానికొస్తే రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా నటించిన స్త్రీ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకత్వం వహించగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుని ఆ ఏడాదిలోని అతి పెద్ద హిట్లలో ఒకటిగా నిలిచింది. ఈ పాటకు సచిన్– జిగర్ మ్యూజిక్ అందించగా, మధుబంతి బాగ్చి, దివ్య కుమార్ ఆలపించారు. అమితాబ్ భట్టాచార్య ఆజ్ కీ రాత్ సాంగ్ కు సాహిత్యం అందించారు. ఇక తమన్నా విషయానికొస్తే ఆమె ప్రస్తుతం సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా దీపక్ మిశ్రా దర్శకత్వంలో తెరకెక్కుతున్న వీవీఏఎన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ అనే మూవీని రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. మే 15న ఈ సినిమా రిలీజ్ కానుంది.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026






## డైరెక్టర్ స్పెషల్

**టాలీవుడ్ సంక్రాంతి పండుగ సీజన్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంటోంది రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ మూవీ. ఫ్యామిలీ ఆడియెన్స్, పిల్లలు మూవీని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. వర్సటైల్ పర్ ఫార్మెన్స్ తో ప్రభాస్ చేసిన వన్ మ్యాన్ షో, హారర్ ఫాంటసీ జానర్ లో ఒక కొత్త వరల్డ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ మారుతి టేకింగ్. అన్ కాంప్రమైజ్డ్‌గా గ్లోబల్ సినిమా స్థాయిలో ప్రొడ్యూస్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మేకింగ్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రాజా సాబ్ సక్సెస్ హ్యాపీనెస్ ను ఇంటర్వ్యూ లో షేర్ చేసుకున్నారు డైరెక్టర్ మారుతి.**

– రాజా సాబ్ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కుతోంది. సంక్రాంతి హాలీడేస్ బిగిన్ కాకముందే ఈ సినిమా 200 కోట్ల రూపాయల మార్క్ టచ్ చేయడం హ్యాపీగా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు నచ్చడం వల్లే బాక్సాఫీస్ వద్ద ఇంత హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తోంది. ఈ సంక్రాంతి హాలీడేస్‌లో మరింతగా మా మూవీకి ప్రేక్షకాదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. సైకలాజికల్ ఎలిమెంట్స్‌తో కొత్త పాయింట్ చూపించాం కాబట్టి ప్రేక్షకులకు రీచ్ కావడానికి కొంత టైమ్ పడుతుందని ముందే అనుకున్నాం. ప్రభాస్ కూడా ప్రశాంతంగా ఉండు డార్లింగ్, మనం కొత్త ప్రయత్నం చేశాం. కొంత టైమ్ పడుతుంది ఆడియెన్స్ కు చేరడానికి అని చెప్పారు. రీసెంట్ గా ఓల్డ్ గెటప్ సీన్స్ యాడ్ చేశాక ఆయనకు మెసేజ్ చేశా, ఆ సీన్స్ అన్నీ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాయని చెప్పారు.

– సంక్రాంతి మూడ్‌లో ఉంటారు కాబట్టి ప్రేక్షకులు అలాంటి ఒక లైటర్ వేన్ సినిమా ఎక్స్ పెక్ట్ చేసి ఉంటారు. ఈ కథలో బొమన్ ఇరానీ పాత్ర ఎంటరైనప్పటి నుంచి సైకలాజికల్ గా టర్న్ అవుతుంది. ఆ సీన్స్ వెనక మేము అనుకున్న కాన్సెప్ట్ కొందరికి సులువుగా అర్థం కాకపోయి ఉండొచ్చు. హారర్ మూవీస్ లో దెయ్యాన్ని చంపడం ఈజీ. ఎలాగైనా చంపొచ్చు. కానీ ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరోతో ఒక క్యారెక్టర్ డిజైన్ చేసి సాదా సీదా హారర్ కామెడీ చేయొద్దనే ఇలా ఫాంటసీ, సైకలాజికల్ ఎలిమెంట్స్ యాడ్ చేసి బిగ్ స్కేల్ మూవీ చేశాం. సినిమా రిలీజైన సెకండ్ డే ప్రెస్ మీట్ లో నేను మా మూవీకి ఎలాంటి రెస్పాన్స్ ఉంది, ఎవరు ఎలా అనుకుంటున్నారు అనేది క్లియర్ గా చెప్పా. ఈ సోషల్ మీడియా ట్రెండ్ లో ఎందుకు దాచడం.

– ఇప్పుడు రాజా సాబ్ మూవీని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా బాగుందంటూ వాళ్లే మెసేజ్ లు పంపుతున్నారు. మీరు ఫస్ట్ టైమ్ మూవీ చూసినప్పుడు మీకు కావాల్సిన ఎలిమెంట్స్ వెతుక్కుంటారు. కానీ సెకండ్ టైమ్ మూవీ చూస్తే ఎంత డెప్త్ గా ఆలోచించే ఈ సీన్ చేశారు అనేది అర్థమవుతుంది. రాజా సాబ్ లాంటి సినిమా చేయడం సులువు కాదు. ఒక వ్యక్తి ట్రాన్స్ లోకి వెళ్లాడు అనేది విజువల్ గా చూపించడం కష్టం. అతని సబ్ కాన్షియస్ మైండ్ ను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయాలి. ఈ మూవీలోని ఓల్డ్ గెటప్ లో రివర్స్ సీన్స్ కోసం చాలా కష్టపడ్డాం. కొన్ని సీన్స్ కోసం ప్రభాస్ గారు 15 డేస్ ఎలా చేద్దామని ఆలోచించారు. నువ్వు ఇంత గ్రేట్ సీన్ రాశావు డార్లింగ్, నేనూ నా వందశాతం ఎఫర్ట్స్ పెట్టాలి కదా అని ఆయన అనేవారు. జోకర్ సీన్ లో ఆయన చిన్న స్మైల్ ఇస్తారు. ఆ స్మైల్ తో గ్రేట్ పర్ ఫార్మ్ చేశారు అనిపించింది.

<u>రాజా సాబ్ సినిమాకు ఇంత భారీ కలెక్షన్స్ వస్తున్నాయంటే ప్రభాస్ గారిని కొత్త జానర్ లో యాక్సెప్ట్ చేసినట్లే కదా. బీ, సీ సెంటర్స్ లో కూడా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఈ మూవీలో ప్రభాస్ గారి క్యారెక్టర్ ను లో ఎక్స్ పెక్టేషన్స్ లో ఉంచాలనే ఇంట్రో సీన్ నుంచి ప్రయత్నించాం. క్లైమాక్స్ లో కూడా వందమందిని పెట్టి ఫైట్ చేయించొచ్చు. అలా చేస్తే మళ్లీ రొటీన్ అని అంటారు.</u>

– ప్రభాస్ గారి అభిమానులు నాకు సోదరులు. వారే ఫోన్స్, మెసేజ్‌లు చేస్తూ అభినందిస్తున్నారు. ప్రభాస్ గారిని కలర్ ఫుల్‌గా సాంగ్స్, డ్యాన్స్ లతో చూపించారని, కొత్తగా ప్రెజెంట్ చేశారని అప్రిషియేట్ చేస్తున్నారు. ఇండస్ట్రీ నుంచి కూడా చాలా మంది నాకు పర్సనల్ గా విష్ చేశారు. నాగ్ అశ్విన్ గారు, సందీప్ వంగా గారు రాజా సాబ్ కు సపోర్ట్ చేశారు.



– ఈ మొత్తం ప్రాసెస్‌లో నేను స్ట్రాంగ్ గా ఉన్నాను. అందుకే సినిమా రిలీజైన రెండో రోజు మీ ముందుకు వచ్చి మాట్లాడాను. నాకు అనుకున్న టైమ్ కు సినిమా రిలీజ్ చేయాలి అనే వర్రీ లోనే టెన్షన్ పడుతూ ఉండిపోయా. అందుకే నేను రిలీజ్‌కు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూస్‌లో అలసిపోయినట్లు కనిపించాను. ఏ సినిమా గురించి సోషల్ మీడియాలో ట్రోల్స్ రాలేదో చెప్పండి. ప్రతి సినిమాకు వస్తుంటాయి. నలుగురు చెడుగా మాట్లాడితే నలభై మంది వెళ్లి సినిమా చూస్తున్నారు. సినిమా బాగుంది కదా అని అంటున్నారు. ప్రీమియర్ షోస్‌కు అనుమతి, బుకింగ్స్ ఇలాంటివి నా పరిధి లోకి రావు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026




మసూద మూవీతో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది కావ్య కళ్యాణ్ రామ్. ప్రియదర్శి హీరోగా నటించిన బలగం మూవీలో సంధ్య పాత్రలో నాచురల్ యాక్టింగ్‌తో మెప్పించింది. ఈ రెండు సినిమాలు పెద్ద హిట్టయినా కావ్య కళ్యాణ్‌రామ్‌కుతెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. రెండేళ్ల క్రితం రిలీజైన ఉస్తాద్‌తో చివరగా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఓ వైపు సినిమాల్లో కొనసాగుతూనే ఎల్ఎల్‌బీ కూడా పూర్తి చేసింది కావ్య కళ్యాణ్ రామ్. చిన్నతనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కావ్య కళ్యాణ్ రామ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా పలు సినిమాల్లో నటించి ఎంతోమందిని ఆకట్టుకుంది. పెద్దయ్యాక హీరోయిన్ గా మారి తన లక్ ను టెస్ట్ చేసుకుంటున్న కావ్య ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన ఫోటోలను షేర్ చేస్తుంది. రీసెంట్ గా ఆమె రెడ్ కలర్ శారీ, గ్రీన్ కలర్ బ్లౌజ్ లో ఎలాంటి హంగూ ఆర్భాటాలూ లేకుండా చాలా నేచురల్ లుక్ లో కనిపించి అందరినీ ఎట్రాక్ట్ చేస్తుంది. కావ్య షేర్ చేసిన ఈ ఫోటోలకు నెటిజన్లు లైకులు కొడుతూ వాటిని నెట్టింట వైరల్ చేస్తున్నారు.



నటిగా నిలదొక్కుకునేందుకు ఎంతో శ్రమిస్తున్నారు డింపుల్ హయతి. విజయవాడకు చెందిన ఈ ముద్దుగుమ్మ పరిశ్రమలోకి అడుగుపెట్టి 8 ఏళ్లు కావొస్తున్నా ఇంత వరకు సరైన హిట్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజతో కలిసి భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రంపైనే డింపుల్ హయతి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డింపుల్ ఇప్పటి వరకు ఎవరికీ తెలియని తన నేపథ్యం, ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ గురించి చెప్పి షాకిచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే...గల్ఫ్ మూవీతో వెండితెరపై అడుగుపెట్టారు. అయితే హరీశ్ శంకర్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ నటించిన గద్దల కొండ గణేష్ మూవీలో స్పెషల్ సాంగ్‌తో డింపుల్ పాపులర్ అయ్యారు. ఆ తర్వాత యూరేకా, ఖిలాడీ, రామబాణం తదితర సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేదు. అటు తమిళ్, హిందీ, కన్నడ ఇండస్ట్రీల్లోనూ ఆమెకు అదృష్టం కలిసిరాలేదు. ప్రస్తుతం రవితేజ హీరోగా భర్తమహాశయులకు విజ్ఞప్తి చిత్రంలో లీడ్ క్యారెక్టర్ చేస్తుంది. భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సునీల్, సత్య, వెన్నెల కిశోర్, సుధాకర, మురళీధర్ గౌడ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరిలియో సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. ఏ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ప్రసాద్ మూరేళ్ల సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



తాజాగా హీరోయిన్ మిర్నా మీనన్ ఇలా బ్లాక్ డ్రెస్ లో తన అందాలను ఆరబోస్తూ మెరిపిస్తుంది. మిర్నా మీనన్.. కథానాయికగా తమిళం, మలయాళం, తెలుగు చిత్రాలలో నటించింది. అధితి మీనన్‌గా తన సినీ కెరీర్ ప్రారంభించింది ఈ బ్యూటీ. చుడచక్కని రూపుతో కుర్రకారును ఫిదా చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా సోషల్ మీడియా వేదిక కొన్ని ఫోటోలను పంచుకుంది ఈ వయ్యారి. ఈ ఫోటోలపై మీరు కూడా ఓ లుక్కెయ్యండి మరి. స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా అందాల ఆరబోత చేస్తూ కవ్విస్తోంది. తాజాగా అమ్మడు క్లీవేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ అందాలు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 15 డిసెంబర్ 1992న కేరళ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం ఇడుక్కి జన్మించింది అందాల భామ మిర్న మీనన్. ఈ వయ్యారికి సయన సంతోష్, అదితి మీనన్ అనే మరో రెండు పేర్లు కూడా ఉన్నాయి. మొదటి రెండు సినిమాల్లో అదితి మీనన్ అనే ఉంటుంది.

ఒకప్పుడు స్టార్ హీరోయిన్ల లిస్టులో టాప్ స్థానంలో ఉన్న రకుల్ ప్రీత్‌సింగ్.. ఇప్పుడు కొత్త దారిలో నడుస్తోంది. మ్యారేజ్ తర్వాత గ్లామర్ షోలో తగ్గని ఆమె.. ప్రతి ఈవెంట్, ఫొటోషూట్‌లో తన హాట్ లుక్స్‌తో హైలైట్ అవుతోంది. మ్యారేజ్ తర్వాత చాలా మంది హీరోయిన్లు వెనక్కి తగ్గుతారని అనుకునే సమయంలో ఈ ముద్దుగుమ్మ మాత్రం గ్లామర్ షోలో రెచ్చిపోతుంది. భగ్నాని కుటుంబం కోడలిగా వెళ్లిన తర్వాత ఆమె లుక్స్ మరింత హాట్‌గా మారాయి. తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఈ మూవీ పెద్దగా విజయవంతం కాలేదు. తొలి మూవీలోనే ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత గ్యాప్ లేకుండా సీరియల్స్ చేసింది. ఈమె కెరీర్ మొదట్లో మూవీలు బాగానే ఆకట్టుకున్నాయి. స్టార్ హీరోల నుంచి సీనియర్ హీరోలు అందరితో నటించి ప్రేక్షకులను తన గ్లామర్‌తో కట్టిపడేసింది. కానీ, బిగ్గెస్ట్ హిట్ మూవీలు లేవు.



మాలవికా మోహనన్ భారతీయ నటి, ప్రధానంగా మలయాళ, తమిళ, తెలుగు చిత్రాలలో నటిస్తున్నారు. మాలవికా సినిమాటోగ్రాఫర్ కె. యు. మోహనన్, బీనా మోహనన్ కుమార్తె. ఆమె కేరళలోని కన్నూర్ లోని పయ్యనూర్ కు చెందినది. పట్టం పోల్ (2013) అనే రొమాంటిక్ డ్రామాతో ఆమె నటనా రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో సూపర్ స్టార్ పేట్టతో పూంగోడి మాలిక్ పాత్రలో మాలవికా తమిళంలో అడుగుపెట్టింది. టైట్ టీస్ట్ ప్యాంట్‌తో హెయిర్ లీవ్ చేసి ఓ రిచ్‌లుక్‌లో ఫిల్మ్‌ఫేర్ మ్యాగ్‌జైన్‌కి ఫోజులిచ్చింది ఈ భామ. ఎంతో యాక్టివ్‌గా నవ్వుతూ హెయలొలిస్తున్న ఈ భామ లేటెస్ట్ పిక్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి.





మళ్లీ రావా సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయమైన ఆకాంక్ష సింగ్, ఆ తర్వాత దేవదాస్ సినిమాలో నటించింది. సినిమాల్లోకి రాకముందు సీరియల్స్ లో నటించిన ఆకాంక్ష ప్రస్తుతం సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫాలోవర్లకు టచ్ లోనే ఉంటుంది. ఎప్పటికప్పుడు తన కొత్త ఫోటోషూట్స్ ను షేర్ చేసే ఆకాంక్ష బ్లాక్ కాంబినేషన్ లో త్రీపీస్ బికిని మోడల్ డ్రెస్‌ను ధరించి థైస్ అందాలతో యూత్ కు పిచ్చెక్కిస్తోంది. ఈ ఫోటోల్లో ఆకాంక్ష అందాలను చూసి నెటిజన్లు వాటిని నెట్టింట వైరల్ చేస్తున్నారు.



ఎద అందాలు హైలైట్ చేస్తూ ఫొటో షూట్ చేసింది రిద్ది కుమార్. ఈ ఫొటోస్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకోవడంతో క్షణాల్లో వైరల్ గా మారాయి. ఆమెను ఇలా చూసి పిచ్చెక్కిపోతున్నారు నెటిజన్లు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో అందాల అరాచకం సృష్టించే హీరోయిన్లు అంతకంతకు పెరుగుతూ వస్తున్నారు. ఇప్పుడీ లిస్టులో చేరిపోయింది యంగ్ హీరోయిన్ రిద్ది కుమార్. తాజాగా ఆమె షేర్ చేసిన హాట్ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోస్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకోవడంతో క్షణాల్లో వైరల్ గా మారాయి. ఆమెను ఇలా చూసి పిచ్చెక్కిపోతున్నారు నెటిజన్లు. రొమాంటిక్ కామెంట్స్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రభాస్ లేటెస్ట్ సినిమా ది రాజాసాబ్ లో ఓ హీరోయిన్ గా నటించింది రిద్ది కుమార్. ఈ సినిమాలో ఆమె గ్లామర్ రోల్ ఆకట్టుకుందనే టాక్ అయితే బయటకొచ్చింది. అంతకుముందు కొన్ని తెలుగు సినిమాల్లో ఆమె నటించింది. మహారాష్ట్రలోని పూణేలో రిద్ధి కుమార్ జన్మించింది. ఆమె తండ్రి ఇండియన్ ఆర్మీలో ఉండగా.. తల్లి అల్కా కుమార్ అద్వకేట్. ఆమె తత్వశాస్త్రంలో బ్యాచిలర్స్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 10వ తరగతి పూర్తయిన నాటి నుంచే ఆమె డ్యాన్స్ టీచర్‌గా, ఈవెంట్ మేనేజర్‌గా, యాంకర్‌గా ఇలా పలు రంగాల్లో పని చేయడం మొదలుపెట్టింది. మోడల్ గా కెరీర్ మొదలుపెట్టి పలు అందాల పోటీల్లో పాల్గొని మిస్ పూణే (2015), టైటిల్ గెలుచుకుంది. అదే సమయంలో తెలుగు సినిమా లవర్ అవకాశం వచ్చింది. దాని తర్వాత తన మాతృభాష మరాఠీలో, అనంతరం మలయాళం సినిమాల్లో ఓ వైపు బిజీగా ఉంటూనే వెబ్ సిరీస్ లోకి అడుగుపెట్టింది.



ప్రముఖ నటి జాన్వీ కపూర్ అందాల ఆరబోతతో మరోసారి గ్లామర్ ఫోటో షూట్‌లో మెరిశారు. కుర్రకారు మనసు దోచేలా ఉన్న ఈ ఫోటోలు తాజాగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రముఖ నటి జాన్వీ కపూర్ మరోసారి గ్లామర్ ఫోటో షూట్‌లో మెరుస్తూ కుర్రకారు మనసు దోచేశారు. రెడ్ కలర్ మోడ్రన్ డ్రెస్‌లో అదరగొట్టేశారు. క్యూట్ లుక్స్‌తో వైట్‌కలర్ మ్యాచింగ్ ఇయర్‌రింగ్స్‌తో సూపర్బ్‌గా ఉంది ఈ భామ.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 23 2026




తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా గొల్ల రామవ్వ



హలో ఇట్స్ మీ అంటున్నవరుణ్ సందేశ్



హీరో చంటి చిత్రం పేట రౌడీ



ఆత్రేయపురం బ్రదర్స్




హనీ టెర్రిఫిక్



చైనా పీస్ హీరోలుగా
నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





సారా అర్జున్